RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 04 పేజీలు: 12 బుధవారం 18 జూన్ 2025

## 100 ఎకరాలకు తగ్గకుండా 4 గోశాలలు

### గో సంరక్షణకు ఎంత ఖర్చయినా వెనకాడం



మన సాక్షి గొంతుక డెస్క్ గోవుల సంరక్షణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు గోవుల సంరక్షణపై మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారుగోవుల సంరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలోని నాలుగు కీలక ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కూడిన ఆధునిక గోశాలలను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర శివారులోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన ప్రాంగణాల్లో ఈ గోశాలలు నిర్మించాలన్నారు. గోసంరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడబోదని సీఎం తెలిపారు.

## కుప్పం బాధితురాలికి సాయం ప్రకటించిన సీఎం






మన సాక్షి గొంతుక డెస్క్ చిత్తూరు జిల్లా కుప్పం మండలం నారాయణపురంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు.ఘటనలను సహించే ప్రసక్తే లేదని సీఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్న సీఎం.. వారిని బాగా చదివించాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని.. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు.

## ఎక్కడికైనా రావడానికి సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై గోషామహల్ శాసన సభ్యులు రాజాసింగ్ స్పందించారు. మీరు ఎప్పుడు కలిస్తానని చెప్పిన అప్పుడు వచ్చి కలుస్తానన్నారు. పార్టీని బలోపేతం చేయడం కోసం అంకితభావంతో పని చేశాను అని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు.కిషన్ రెడ్డి ఎక్కడికి, ఎప్పుడు అనేది నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

## ఇండియా కూటమి చెక్కుచెదరదు..



మన సాక్షి గొంతుక డెస్క్ అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ఇండియా కూటమి బలంగా ఉంది. అది చెక్కుచెదరదు. ఎవరైనా కూటమి నుంచి వెళ్లిపోవాలనుకుంటే స్వేచ్ఛగా వెళ్లిపోవచ్చు. ఎవరూ ఆపరు. అంతేగానీ కూటమిలో ఉంటూ కూటమిని పలుచన చేసే వ్యాఖ్యలు చేయొద్దు' అని అఖిలేష్ మండిపడ్డారు.

## ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు



మన సాక్షి గొంతుక డెస్క్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మరోసారి కీలక పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఒణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం పేరు మార్పు. తిరుమలకు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయానికి శ్రీవారి అంతర్జాతీయ విమానాశ్రయం గా పేరు పెట్టాలని టీటీడీ ప్రతిపాదించింది. ఈ మేరకు పౌర విమానయాన శాఖకు అధికారిక లేఖ రాయాలని నిర్ణయించడంతో, తిరుమలకు వచ్చే భక్తులకు శ్రీవారి పేరుతోనే విమానాశ్రయం స్వాగతం పలికే అవకాశముంది.

## ఫోన్ ట్యాపింగ్ తో గతంలో ఓడిపోయాం



మన సాక్షి గొంతుక డెస్క్ గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రే దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు

## జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లకై జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషం ఏంటో చూపిస్తాం. ఢిల్లీ పాలనకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అందరు దైవ భక్తి కలిగి ఉండాలి..

ఖిల్లా ఘనపూర్ (మనసాక్షి గొంతు క ) 17-6-2025వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్. కేంద్రం లో బజారు ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ చాలీసా 39 వ వారం గ్రామ యువత పిల్లలు అందరు కలిసి విజవంతం గా పూర్తి చేసుకున్నాం



## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50% రాయితీ..
## డి ఈ ఓ విజయ కుమారి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 17 హైదరాబాద్ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సేవలను గుర్తించి వారి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో మేడ్చల్ మల్కాజ్ గిరి డిఇఓ విజయకుమారి కీలక నిర్ణయం తీసుకున్నారు. 2025 -26 విద్య సంవత్సరానికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం మేర ఫీజు రాయితీ అందజేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఇది వర్తిస్తుందని ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రాయితీ అన్ని ప్రైవేట్ పాఠశాలలు కచ్చితంగా ఇచ్చి తీరాల్సిందని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఆయా పాఠశాల యజమాన్యాలు వెంటనే నిర్ణయాన్ని అమలు చేయాలని డిఇఓ విజయకుమారి ఆదేశించారు. జర్నలిస్టు పిల్లలకు 50% రాయితీ ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆమె జర్నలిస్టులను కోరారు.

## మృతురాలికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన...
## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 17( మన సాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య తల్లి కీ" శే.కావలి నాగమ్మ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములు పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి మాజీజెడ్పిటిసిపెద్దింటివెంకటేష్,రాజశేఖర్ మాజీ సర్పంచ్ గట్టు యాదవ్, దేవేందర్ రెడ్డి, మూర్తి గొల్ల రాముడు, ఎస్ కృష్ణ, ఎస్.చంద్రాయుడు, అనిల్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి లో డిఫెన్స్ మందు బాటిల్లను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 17 హైదరాబాద్ మల్కాజ్ గిరి లో డిఫెన్స్ మందు బాటిల్లను మార్కెట్లో అమ్ముతుండగా ఎక్సైజ్ శాఖ పోలీసులు ఇద్దరు ఎక్స్ ఆర్మీ ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మల్కాజ్ గిరి ప్రాంతంలో రెండు చోట్ల ఆర్మీకి సంబంధించిన డిఫెన్స్ మందు బాటిల్స్ అమ్ముతున్నారని సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఇద్దరు నిందితులను 37 డిఫెన్స్ మందు బాటిల్లను నిందితుల నుండి స్వాధీన పరుచుకుని నిందితులను పట్టుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. అలాగే మేడ్చల్ ప్రాంతంలో మరో 24 బాటిల్లను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు నెలవారీగా వచ్చే డిఫెన్స్ క్యాంటీన్ బాటిల్లను క్యాంటీన్ నుంచి తీసుకువచ్చి వివిధ ప్రాంతాలలో అమ్ముతున్నట్టుగా ఎక్సైజ్ శాఖ పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనుండి హైదరాబాద్ ప్రాంతంలో ఎక్కడైనా డిఫెన్స్ బాటిల్లను అమ్ముతున్నట్లుగా తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని వారు ప్రజలను కోరారు.



## ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హరిచందన..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 17 హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను మంగళవారం కలెక్టర్ హరిచందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైమరీ పాఠశాల యందు మౌలిక వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాల మొత్తం కలియ తిరుగుతూ తరగతి గదులను వసతులను పరిశీలించారు. మంచినీటి వసతి మరుగుదొడ్లు బోధన తీరుపై విద్యార్థినీ విద్యార్థులను ఆమె అడిగి తెలుసుకున్నారు. సరైన టైమ్ కు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వస్తున్నారా లేదా అనే విషయంపై ఆమె అక్కడే ఉన్న రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అన్ని తరగతుల చిన్నారులతో కలెక్టర్ హరి చందన క్రీడలు నైపుణ్యం వివిధ సబ్జెక్టుపై ముచ్చటించారు.




## సనత్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి.. ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 17 హైదరాబాద్ సనత్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పద్మారావు నగర్ లో పలు చోట్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. సనత్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి బి ఆర్ ఎస్ నాయకులు పవన్ కుమార్ గౌడ్ బాబురావు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు

**బంజారా గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్....**




ఖిల్లా గణపూర్ మండల్,( మనసాక్షి గొంతుక ) జూన్ 17 వనపర్తి మండలం పెద్దగూడెం తాండ గిరిజన రైతులకు ఫారెస్ట్ అధికారులు ఇబ్బందికి గురి చేస్తున్నందున వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు చేయడం గురించి మంగళవారం నాడు బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కి కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఎస్టీ కమిషన్ ఫిర్యాదు సానుకూలంగా స్పందించి త్వరలోనే వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారిపై నోటీసులు పంపిస్తామని చెప్పడం జరిగిందని అని శివ నాయక్ చెప్పారు. గిరిజన రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారు , వనపర్తి లోని అటవీ భూమికి ఆనుకొని దగ్గరలో ఉన్న గిరిజన రైతుల వ్యవసాయ భూమి దగ్గరికి గిరిజన రైతులను వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రైతులపై దాడులకు దిగుతు ఇబ్బందులు పెడుతు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయన విచారణ వ్యక్తం చేశారు.గతంలో చాలా సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నందుకు గిరిజన రైతులకు ప్రభుత్వాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు ఇంకా 58 మందికి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం దగ్గర పెండింగ్ లోనే ఉన్నావని తెలిపారు. చర్యలు తీసుకొని ఎస్సి ఎస్సి అట్రాసిటీ కింద కేసు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకొని గిరిజన రైతులకు న్యాయం చేయగలరని శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ ను కోరినట్లు ఆయన తెలిపారు .

## ఘనంగా లక్ష్మణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ సీనియర్ సిటిజన్ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ 89 జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు దొడ్ల సదానంద ముదిరాజ్ జాతీయ ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ నీలం శ్రీనివాస్ ముదిరాజ్ రామోజీ నర్సింగరావు ముదిరాజ్ శ్రీనివాస్ రాజ్ మరియు ముదిరాజ్ బంధువులు ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది. ఈ వయసులో కూడా ముదిరాజ్ సంఘంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులుగా సేవలందిస్తున్న లక్ష్మణ్ ముదిరాజులు అందరూ అతని సేవలను కొనియాడారు ఈ వయసులో కూడా ముదిరాజ్ జాతి రత్నాల చరిత్రను ఒక డైరీ రూపంలో ప్రచురించి ముదిరాజ్ జాతికి అంకితం చేయనున్న లక్ష్మణ్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రశ్నించిన వాడే నక్సలైట్ అడగని వాడు ఆల్ రైట్ ధర్నా చౌక్ లో ఆర్ నారాయణమూర్తి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో నిర్వహించిన మహా ధర్నాలో సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ అటవీ సంపదను అంబానీ ఆదానిలకు కట్టబెట్టిందికే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను చంపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అణిచి వేయాల్సింది చంపాల్సింది మావోయిస్టులను కాదని దోపిడి దారులను వ్యవస్థను నాశనం చేసే వారిని అణిచి వేయాలని ఆయన అన్నారు. ప్రశ్నించిన వాడే నక్సలైట్ అని అడగని వాడు ఆల్ రైట్ అని ఆయన ఆవేశం వ్యక్తం చేశారు. శాంతిచర్చలకు మావోయిస్టులు సముకత వ్యక్తం చేస్తుంటే అది పట్టించుకోకుండా ఏకపక్ష కాల్పులకు దిగుతూ ఆదివాసీలను అన్యాయంగా కాల్చి చంపుతూ నరమేధం సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. ధర్నా చౌక్ లో ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ లో ఆదివాసీలే ఎక్కువ చనిపోతున్నారని మావోయిస్టులు చర్చలు జరిపేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని ఆయన కోరారు. శాంతి చర్చలు జరిపి శాంతియుత వాతావరణానికి ముందుకు రావలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోదండరామ్ అన్నారు.

## ఏసీబీకి అడ్డంగా దొరికిపోయిన అవినీతి తిమింగలం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి అధికారులపై ఏసీబీ ఉక్కు పాదం మోపుతుంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటున్నట్లు సమాచారం వస్తే వెంటనే అక్కడికి నిమిషాల్లో వెళ్ళిపోతున్నారు. అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏసీబీ ప్రజల్లో చైతన్యం వస్తుండడంతో అవినీతికి అలవాటు పడ్డ ఆఫీసర్ల పని పట్టేందుకు పలువురు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. దీంతో ఏసీబీ ఆఫీసర్లు సైతం మెరుపు దాడి నిర్వహిస్తూ అక్రమార్కుల ఆట కట్టిస్తున్నారు. మంగళవారం రోజు కాప్రా ఎఇ స్వరూప లక్షా ఇరవై వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిపోయింది. మేడ్చల్ జిల్లా కాప్రా మున్సిపాలిటీ ఏఈ స్వరూప ఓ కాంట్రాక్టర్ నుంచి 1.50 లక్షలు లంచంగా డిమాండ్ చేసింది. దీంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ ని ఆశ్రయించాడు సిమెంటు రోడ్డు విషయంలో బిల్ పెండింగ్ లో ఉన్న విషయం పరిష్కరించాలని కాంట్రాక్టర్ ఏఈ స్వరూపను ఆశ్రయించాడు. ఆమె దానికి 1.50 లక్షలు లంచం డిమాండ్ చేసింది. దీంతో ముందస్తు ప్లాన్ ప్రకారం కాంట్రాక్టర్ నుంచి ఏఈ స్వరూప 1.20 లక్షల లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. స్వరూపను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. భూములు రిజిస్ట్రేషన్ చేయాలన్న పూర్తయిన పనులకు బిల్లులు మంజూరు చేయాలన్న ఇతర పనులకు విరివిరిగా లంచాలను డిమాండ్ చేస్తున్నారు. రెవిన్యూ విద్యా వైద్యం లేబర్ రవాణా ఇరిగేషన్ దేవాదాయం పలు శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులు అనేక దఫాలుగా గడిచిన కొంతకాలంగా పట్టుబడ్డారు. మరికొన్ని శాఖలో లంచాలకు అలవాటు పడ్డ అధికారులు మధ్యవర్తులు నియమించుకుని మరి లంచం తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజల్లో చైతన్యం వచ్చి అవినీతి తిమింగలాలను ఏసీబీకి పట్టించవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

## స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య కలిసిని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్



ఖిల్లా ఘనపూర్ మండల్ (మన సాక్షి గొంతుక జూన్ తెలంగాణలో ప్రవేట్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని . మరియు విద్యా హక్కు చట్ట ప్రకారం పాఠశాలల ముందు ఉన్నటువంటి టెక్నో టాలెంట్ గ్రామర్ వీటిని వెంటనే తొలగించాలని విద్యాహక్కు చట్టం సెక్షన్ 17 ప్రకారం బాలలను శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెట్టకూడదని చెబుతున్న ఆదివారం స్కూలు నడుపుతున్న మండల ఎంఈఓ గార్లు మరియు డీఈఓ గార్లకు చెప్పిన లాభం లేకపోయింది .పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రి మేరకు విద్యార్థి సంఘం అనేకసార్లు రెడ్ హ్యాండెడ్ గా ఎంఈఓ లకు బుక్స్ అమ్ముతున్నటువంటి స్థలం చూపించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి డీఈఓ గార్లకు కూడా అనేకమార్లు విన్నవించుకోవడం కూడా జరిగింది వారు చూసి చూడనట్లు వివరిస్తున్నటువంటి పరిస్థితిమధ్యతరగతి కుటుంబాల యొక్క ఆశలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్ వ్యవస్థను కట్టడి చేయాల్సిందిగా మరియు యొక్క పిల్లల మీద దయ ఉంచి డీఈఓ గార్లకు చాలా స్పష్టమైనటువంటి ప్రైవేట్ స్కూళ్ల పట్ల ఆదేశాలు ఇవ్వగలరని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది యాదగిరి లక్ష్మణ్ రాష్ట్రరాష్ట్ర కమిటీ సభ్యులు

## వెటర్నరీ అధికారులచే పరీక్షలు చేసిన మటన్ విక్రయించాలి




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం లో గ్రామంలోని మటన్ షాప్ యజమానులతో పంచాయతీ కార్యదర్శి మోతే రమేష్ మటన్ షాపుల సమావేశం ఏర్పాటు చేసి కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి అని మరియు మేకలు గొర్రెలను సంబంధిత వెటర్నరీ అధికారులచే ధృవీకరణ చేసిన తర్వాతనే అమ్మాలని తెలిపారు మరియు రోడ్డుపైన కాకుండా సెటర్ల లోనే మటన్ అమ్మవలనని మరియు షాప్ ముందు పరిశుభ్రత పాటించాలని, నిబంధనలు పాటించని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 18 జూన్ 2025

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మాల కుటుంబాలకు అన్యాయం

## మాల సంఘం అధ్యక్షులు వంగపల్లి అర్జున్



జూన్ 17 మన సాక్షి గొంతుకఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో మాల సంఘం అధ్యక్షులు వంగపల్లి అర్జున్ మాట్లాడుతూ మాల జాతికి కమ్యూనిటీ హాల్ లేదు కనీసం ఇందిరమ్మ ఇండ్లకు కూడా అర్హత లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు,మాల సామాజిక వర్గం దాదాపుగా 50 మంది పైగానే దరఖాస్తులు పెట్టుకున్నామని అందులో ఒక్కరికి మాత్రమే వచ్చిందని అన్నారు,ప్రజా పాలన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మాల కుటుంబాలకు అన్యాయం జరిగిందని అన్నారు,మాల సామాజిక వర్గాన్ని మొత్తం దూరం పెట్టేసి అంటరానితనాన్ని గుర్తు చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి మాల సామాజిక వర్గానికి సుమారు 30 ఇండ్లన్న ఇవ్వాలని కోరారు,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,అఖిల పక్ష నాయకులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు,

# శంషాబాద్ అభివృద్ధికి మరో అడుగు

## బృందావన్ టౌన్‌షిప్‌లో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన



శంషాబాద్, జూన్ 17 (మన సాక్షి గొంతుక ):రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు శీఘ్రంగా కొనసాగుతున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు, బృందావన్ టౌన్‌షిప్‌లో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ పాల్గొన్నారు. ఇప్పటికే పూర్తైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో అనుసంధానంగా ఈ రోడ్డు పనులు ప్రారంభమవుతున్నాయని నేతలు తెలిపారు."ప్రతిసారీ ప్రజల కష్టాలు దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకుంటున్నాం" %-% ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్"ప్రతి కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ప్రజల ఆశలు నెరవేర్చేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది," అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చెప్పారు."ప్రతిసారి ప్రజల తరపున నిలుస్తాం" %-% తోకల మురళీకృష్ణ"8వ వార్డులో అభివృద్ధికి ఎక్కడ అవసరమొస్తే అక్కడ పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పందించటమే మా ధ్యేయం," అని ఆయన తెలిపారు."మా మాటకు స్పందించిన నేతలకు కృతజ్ఞతలు" %-% కాలనీవాసులు:బృందావన్ వాసి బాలరాజ్ మాట్లాడుతూ %-% "డ్రైనేజీ మరియు రోడ్డు అవసరాన్ని మురళీకృష్ణ గారు గుర్తించి వెంటనే చొరవ చూపారు. కాలనీ వాసుల తరపున మా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం," అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆర్. గణేష్ గుప్తా, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సాయిల్ కుమార్, అజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొలన్ మహేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# క్షౌర వృత్తిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## వేముల బిక్షం జిల్లా వర్క్ ప్రెసిడెంట్

జూన్ 17 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలంకేంద్రంలో తెలంగాణ క్షౌరవృతిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షౌరవృతిదారులకు ప్రభుత్వం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎల్టి 2 కేటగిరీ నుండి ఎల్టి 4 కేటగిరిగా మార్చాలని వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు,ఆత్మకూరు మండలం నుంచి బయలుదేరిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ వృత్తిదారులకు (సెలూన్ షాపులకు ) 200 యూనిట్లు ఉచితంగా అందించిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు పెండింగ్లో బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించాలని కోరారు,వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని,50 సంవత్సరాలు నిన్న క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పింఛను అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య,టౌన్ అధ్యక్షులు రాచమల్ల బలరాం,రాచమల్ల కృష్ణ, రాచమల్ల రవి,బండి నరేష,బండి వెంకటేశం,మునుగోటి అంజయ్య, ఏపూరి బుగ్గ రాములు మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు,




# పల్లవికి విద్యాసాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

## తండ్రి లేని బాలికకు చదువులో భరోసా ఇచ్చిన ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి, జూన్ 17 (మన సాక్షి గొంతుక):తండ్రి లేకుండా ఎదుగుతున్న సంఘాయిపల్లి గ్రామానికి చెందిన పల్లవికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. భర్త నరేష్ అకాల మరణంతో చదువు కొనసాగించలేక బాధపడుతున్న రమాదేవి, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను ఆశ్రయించింది.విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్, "పేదరికం చదువుకి అడ్డు కాదని చూపించాలి. బాలిక భవిష్యత్తు కోసం సమాజం కలిసివచ్చి చేయూతనివ్వాలి" అంటూ పల్లవికి ఆర్థిక సహాయం అందజేశాడు."విద్య కోసం ఎదురయ్యే ఆటంకాలను తొలగించాలి" %-% ఉప్పల వెంకటేష్"తండ్రి లేని పిల్లలు చదువులో వెనకపడకుండా చూసుకోవాలి. ఒక్కరి జీవితాన్ని మార్చగలిగితే అదే నిజమైన సేవ" అని చెప్పాడు.పల్లవి తల్లి రమాదేవి స్పందిస్తూ, "ఈ కష్టకాలంలో అండగా నిలిచిన వారికి మా కుటుంబం జీవితాంతం కృతజ్ఞతలు చెబుతుంది" అని పేర్కొంది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింహా, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, జర రాయి గౌడ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన

## అంబేద్కర్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



శంషాబాద్, జూన్ 17 (మన సాక్షి ప్రతినిధి):రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్‌గౌడ్ మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీలో పర్యటించాడు. మక్త అంబేద్కర్‌నగర్‌తో పాటు ఆరవ వార్డు ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు హాజరయ్యాడు. మౌలిక సదుపాయాల మెరుగుదలకై భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు బాటలు వేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కౌన్సిలర్ వై. కుమార్ మాట్లాడుతూ, శంషాబాద్ అభివృద్ధిలో ప్రాధాన్యత కలిగిన ఆరవ వార్డులో చేపట్టిన పలు పనులు ప్రజలకు లబ్ధి చేకూర్చేలా ఉంటాయని పేర్కొన్నాడు. నూతన పనులకు నిధుల సమకూర్పు చేస్తూ ప్రజాప్రతినిధిగా నిబద్ధతతో వ్యవహరించడాన్ని అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా, షాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్ రావు,నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్, కౌన్సిలర్ అజయ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై పటాకులు పేల్చుతూ ఉత్సాహంగా స్వాగతం పలికారు.

# చిన్నారి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఖిల్లా ఘనపూర్ మండల్ (మన సాక్షి గొంతుక ) జూన్ 17 శ్రీరంగాపూర్ మండలం నగరాల గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు కుమారుడు రుద్రాన్స్ రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరైన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు మాజీ మంత్రి గారి వెంట బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్, సింగల్ విండో అధ్యక్షుడు జగనాదం నాయుడు, సుదర్శన్ రెడ్డి సత్య రెడ్డి గౌడ నాయక్, వెంకటరెడ్డి, జలీల్, శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇంజినీరింగ్ కళాశాలల డొనేషన్ దోపిడీపై బీజేవైఎం ఆగ్రహం

## విద్యను వ్యాపారంగా మలుస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి – సేవెళ్ల మహేందర్ డిమాండ్




హైదరాబాద్, జూన్ 17 (ప్రజా గొంతుక ప్రతినిధి):రాష్ట్రంలోని అనేక ఇంజినీరింగ్ కళాశాలలు డొనేషన్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా మోసగిస్తున్నాయని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ నేతృత్వంలో బీజేవైఎం శ్రేణులు సోమవారం విద్యా మండలి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సేవెళ్ల మహేందర్, "ఇంజినీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియలో పారదర్శకత లేకుండా, డొనేషన్ల పేరిట విద్యార్థులను నిలువునా మోసం చేస్తున్న కళాశాలలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాల గుర్తింపును రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు.స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం బాధ్యత ప్రభుత్వానిదేరాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ మంజూరుకు ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఈ చర్యలను బీజేవైఎం ఖండించింది. "పెండింగ్‌లో ఉన్న ఫైనాన్షియల్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు జరపడం తథ్యం" అని హెచ్చరించారు.విద్యార్థుల జీవితాలతో ఆడుకునే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్య అనేది సేవ అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే కళాశాలలను ప్రశ్నించకుండా వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, తరుణ్, చితరంజన్, కుమార్, సంతోష్, ప్రధాన కార్యదర్శులు సామల పవన్, గణేష్, సురేష్, కోశాధికారి యోగి, కార్యదర్శులు ప్రవీణ్, అశోక్, నాయకులు సుధీంద్ర శర్మ, అరవింద్, వినీత్, అనిత, మహేందర్, భగీరత్, నితిన్, అవినీష్, నరేన్, గోవర్ధన్, రామకృష్ణ, ఆకాష్, అరుణ్, చక్రి, వినేయ్, రాఘవేంద్ర, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆర్జెడి కి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 17 (మన సాక్షి గొంతుక)అక్రిటిడేషన్ కలిగిన జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యను అందించే విదంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి సర్కులర్ జారీ చేయాలని డీఈవో కార్యాలయంలో విజయలక్ష్మీ (ఆర్జెడి హైదరాబాద్) కి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు.సానుకూలంగా స్పందించిన విజయలక్ష్మీ ఆర్జెడి జర్నలిస్ట్ పిల్లలకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జర్నలిస్ట్ పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా ప్రవేట్ పాఠశాల యజమాన్యానికి సర్కులర్ జారీ చేసే విధంగా డిఈఓకు ఆదేశాలిస్తామని స్పష్టం చేశారు.అన్ని పాఠశాలలు ఈ ఆదేశాలు పాటించాలన్నారు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్ట్ పిల్లల విద్యపై సానుకూలంగా స్పందించిన విజయలక్ష్మీ ఆర్జెడికీ ధన్యవాదములు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్టులు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ వెంకటేష్ గౌడ్,విజయ్,హరిప్రసాద్ గౌడ్,నాగరాజు,కిరణ్,వెంకటేశ్వర రెడ్డి,గోకారి,రాఘవ గౌడ్,గోకారి,మల్లికార్జున గౌడ్,సుదర్శన్ గౌడ్,ఈరన్నగౌడ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

## అభివృద్ధి పథంలో శంషాబాద్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, జూన్ 17 మన సాక్షి గొంతుక)శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా 20వ వార్డులో రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రేఖా గణేష్ గుప్తా మాట్లాడుతూ, "ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో శంషాబాద్ అభివృద్ధి బాటలో సాగుతోంది. ముఖ్యంగా 20వ వార్డుకు అధిక నిధులు కేటాయించబడటం ఆనందదాయకం. శంషాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చేందుకు ఇది ముందడుగు" అని చెప్పారు.కార్యక్రమంలో, శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్ రావు,శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్, రాష్ట్ర నాయకులు గణేష్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోలన్ మహేందర్ రెడ్డి సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు నడుమ ఆలయ భూముల సర్వే




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు :నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో దేవాలయ భూములు కబ్జాకు గురైన నేపథ్యంలో సర్వే చేసి హద్దురాలు పాతాలని గత కొంతకాలంగా గ్రామ యువకులు పోరాటం చేస్తున్నారు. దీనితో స్పందించిన అధికారులు మంగళవారం ఆలయం భూములకు సర్వే చేపట్టారు. ఎలాంటి వివాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తు నడుమ చేపట్టిన సర్వే కార్యక్రమంలో సర్వేయర్లు రామ నరసయ్య, మహేష్ ఎస్సై పసుపులేటి మధు ఆలయ చైర్మన్ అయితగోని పరమేష్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భవానిమాత ఆలయంలో విశేష పూజలు

**రవీందర్ యాదవ్, మాజీ చైర్మన్ నరేందర్, బచ్చలి నరసింహా, సుజీవన్ పాల్గొన్న నేతలు**





జానంపేట, జూన్ 17 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):జానంపేట శ్రీ భవానిమాత దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రారంభోత్సవం అనంతరం వచ్చిన తొలి మంగళవారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఆయన మాట్లాడుతూ "భవానిమాతను శక్తి స్వరూపిణిగా, లక్ష్మీదేవిగా ఆరాధించడం హిందూ సంప్రదాయం. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ భక్తులు అమ్మవారికి విశేషంగా పూజలు చేస్తుంటారు. మనశ్శాంతి కోసం నిత్యం ఇష్టదైవాన్ని సేవించాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు బచ్చలి నరసింహా, సుజీవన్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, నంద కిషోర్, నందిగామ శ్రీనివాస్, చెట్ల జంగయ్య, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, కొండ మల్లేష్, మంగ శ్రీశైలం, చెర్క శివ, పిట్టల మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలన్నది ప్రజా ప్రభుత్వ ఉద్దేశం

**గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్:ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశమణి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజ్ పూర్ గ్రామంలోని ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులకు మరింత మహర్దశ రానుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల హక్కులకు ఆశన్న గారి భుజంగ రెడ్డి గళం

**చేయూత పెంపు మరిచిన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన భుజంగ రెడ్డి**



హైదరాబాద్, జూన్ 17 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఈ ప్రభుత్వం గ్రామస్థాయిలో ఓట్లను అడిగే అర్హతే లేదని ఆశన్న గారి భుజంగ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. "రైతు బరోసా అని చెబుతున్నారు గానీ, చేయూత పింఛన్ పెంపు మాత్రం ఎక్కడా లేనే లేదు" అంటూ ఆయన వేదనను వ్యక్తపరిచారు.ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 10 శాతం మంది చేయూతకు అర్హులే ఉంటారని, ఈ వర్గాల పట్ల ప్రభుత్వం కనీస శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పరిచాక, వారి హక్కుల్ని విస్మరించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు."ఇప్పుడు చేయూత పెంచకపోతే... గ్రామపంచాయతీ ఎన్నికల్లో వీరి మద్దతు పొందడం సాధ్యం కాదు" అని ఆయన హెచ్చరించారు. వికలాంగులకు హామీ ఇచ్చిన రూపాయలు,6000 నెలసరి పింఛన్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై ఇప్పటికీ అమలు లేకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు."ఇప్పుడు స్పందించకపోతే, మళ్లీ ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదు. చేయూత పెంపుతో పాటు హామీల అమలు తక్షణం ప్రారంభించాలి" అని ఆశన్న గారి భుజంగ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




# నరసన్న కుటుంబానికి చెక్కును అందజేసిన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనల్లగొండ జిల్లా: మిర్యాలగూడ పట్టణంబాపూజీ నగర్(వడ్డెర కాలనీ) నరసన్న నివాసం నందు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన.నిడమనూరు మండలం, ఎర్రబెల్లి గ్రామానికి చెందిన,ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి వ్యక్తిగత డ్రైవర్ ఉప్పునూతల నరసింహా కుటుంబానికి,ఎమ్మెల్సీ సహకారం మరియు మిత్రుల సహకారంతో సేకరించిన నగదు, నాలుగు లక్షల 52 వేల రూపాయల చెక్కును అందజేసిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, నిడమనూర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, మిర్యాలగూడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిసికే ప్రసాద్, గరకనెట్ తండా తాజా మాజీ ఉపసర్పంచ్ కిషోర్ నాయక్, షరీఫ్ సార్,తెనాలి సుధాకర్ రెడ్డి,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్రా చారి, గడ్డమీది నాగార్జున,మరియు మరియు నాగేండ్ల వెంకటేశ్వర్లు, నరసన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



మన సాక్షి గొంతుక/మల్యాల మండలకేంద్రంలో, మండల కాంగ్రెస్ పార్టీ %డ% యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి మరియు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలభిషేకం కార్యక్రమాం నిర్వహించడం జరిగింది... వారికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుంది. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మరియు సన్నపు వడ్లకు 500 బోనస్ , అలాగే పెట్టుబడి సాయం రైతు భరోసా ఇస్తుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, వెలమ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, కంచర్ల లక్ష్మణాచారి, నేరెళ్ల సతీష్ రెడ్డి , మల్లయ్య దిండు ప్రవీణ్ , ఎండి మామ్ మరి లక్ష్మణ్, కోరపు వెంకటేష్, కిషన్ రెడ్డి, వీరబత్తిని ప్రతాప్, కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం, ఆగంతపు వంశీ, గుర్రం వెంకన్న, చట్పల్లి నరేష్, బివి రమణ, బండి రవి, మహిపాల్ రావు, రామగిరి మురళి, శంషద్దీన్, బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రుల అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లల తల్లిదండ్రుల అవగాహన సదస్సు కార్యక్రమాని మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి హీర్య నాయక్ హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వము దివ్యాంగ పిల్లల కొరకు భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా అన్ని రకాల వసతులతోని ఉచిత విద్య , భోజనం, పిల్లలకు రవాణా ఖర్చులు, ప్రతి సోమవారము విజయోథెరపీ క్యాంపు, ఉపకరణాల గుర్తింపు పంపిణీ శిబిరాలు, సదరం పై అవగాహన శిబిరాలు వంటి సేవలు అందించబడతాయి. తల్లిదండ్రులు మీ పిల్లలకు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. దివ్యాంగుల పిల్లలు భగవంతుడు తో సమానమని తెలిపారు. దివ్యాంగ పిల్లలను ప్రోత్సహించినట్లయితే వారు మంచి ప్రతిభ చూపిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. దివ్యాంగులు అయినప్పటికీ ఎంతోమంది గొప్ప రాజకీయ నాయకులు శాస్త్రవేత్తలు న్యాయవాదులుగా ఇంజనీర్లుగా గొప్ప గొప్ప స్థానాలలో ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. దివ్యాంగులను తక్కువ చూపు చూడకుండా బాగా ప్రోత్సహించాలని వీరి పట్ల తల్లిదండ్రులతోపాటు సమాజం యొక్క బాధ్యత కూడా ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో దండు మైలారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి , పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు డాక్టర్ పరమేష్ , యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ , యుటిఎఫ్ మండల అధ్యక్షులు కిరణ్ , ప్రత్యేక ఉపాధ్యాయుడు రమేష్ ఎంఆర్సి స్టాప్ శేషు, సంపత్, అశోక్, అమీనా, బుచ్చప్ప దివ్యంగా పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజాబీపాలనలోనే గ్రామాల అభివృద్ధి

**-ఆరుట్ల చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో 1.40 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**
**-రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగుపరిచడానికి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు**
**-మంచాల మండలంలో 435 మందికి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల వారి సొంతింటి కలను సాకారం చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలంలోని ఆరుట్ల చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో పర్యటించిన ఆయన 1.40 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరుట్లలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న మొట్టమొదటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు అనంతరం... మంచాల మండల కేంద్రంలో మంచాల మండలానికి చెందిన 435 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను మరియు మండల పరిధిలోని 53 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, గుండెమోని జయమ్మ, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, సుంకరి పాండరీనాథ్, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్, ప్రేమాకర్ రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్, కావలి శ్రీనివాస్, అనంగల్ల యాదయ్య, గుడ్డిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్ , మార సురేష్, గోరె వీరేష్, ఎర్పుల రాజు. అంతటి రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల రాఘవ, రావుల మంతని శివ యాదవ్, భాషయ్య, దసరామోని రమేష్, బుట్టి కృష్ణ, చెరుకు నర్సింహా, కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు, మార లక్ష్మణ్, నాయినంపల్లి యాదయ్య, కసరమోని రాజేష్, భాస్కర్ రైనా, పాండాల శ్రీనివాస్ రాయుడు, వస్పరి కుమార్, చీమర్ల గణేష్, దుబ్బాక సూర్యం, పొలామోని అనిల్ రాజు, బత్తుల రాజు, పంబాల శివ, సింగారం సుమన్, చేతాళ్ళ సతీష్, కుకూడాల నరేందర్ రెడ్డి, బీరుమల్లేష్, లక్ష్మానాయక్, లచ్చగారి జంగారెడ్డి, తలారి కృష్ణ, కొంకని విజయ్, చీరాల జంగయ్య, అశ్వల బాలరాజు, అధికారులు ఎమ్మార్వో ప్రసాదరావు, ఎంపీడీఓ బాలశంకర్, ఆరుట్ల స్కూల్ హెచ్ఎం గిరిధర్ గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

